క్లుప్తంగా

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి



బచ్చన్నపేట: యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని నర్మెట సీఐ నాగబాబు అన్నారు. గురువారం మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో పలు వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. అలాగే కిరాణ దుకాణాల్లో తనిఖీలు చేపట్టి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని యజమానులపై కేసులను నమోదు చేశారు. ఎస్సైలు నవీన్‌కుమార్, సృజన్‌కుమార్, సర్పంచ్ ఖలీల్‌బేగమ్, ఎంపీటీసీ లలిత, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

మంత్రి 'ఎర్రబెల్లి'ని కలిసిన సర్పంచ్‌లు

కొడకండ్ల: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును గురువారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు కలిశారు. తాము పదవి చేపట్టి నాలుగేళ్లయిన సందర్భంగా గ్రామాల అభివృద్ధిలో ఎనలేని సహకారం అందించిన మంత్రి దయాకర్‌రావు దంపతులకు సర్పంచ్‌లు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. సర్పంచ్‌లు రమాదేవి, శ్రీలత, విమల, ఊర్మిల, మహేష్‌నాయక్, రాజ్‌కుమార్, రాములు, మంజుల, రాగ్యానాయక్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ ఉప్పల స్వామి గ్రామస్తులతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. గురువారం ఉప సర్పంచ్, స్థానిక నాయకులతో హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తమ వినతికి మంత్రి సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తెలిపారు. ఉప సర్పంచ్ రామచంద్రం, బీఆర్‌ఎస్ నాయకులు జింక భిక్షపతి, గాదె రాజు ఉన్నారు.

రేపు అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడెం బస్‌స్టేజీ వద్ద యువచైతన్య అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగనిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ స్మారక విగ్రహం ప్రారంభానికి ముస్తాభవుతుంది. ఈ విగ్రహాన్ని రేపు(శనివారం) మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించనున్నటు నిర్వహణ కమిటీ ప్రతినిధులు చింత రవి, సోమయ్య, గుండె రమేష్ చింత ఉపేందర్, సరేందర్, పరుశరాములు, శేఖర్, మహేందర్, మామిడి సైదులు,యాకస్వామి తదితరులు పేర్కొన్నారు.


నియోజకవర్గ క్యాలెండర్ ఆవిష్కరణ

లింగాలఘణపురం: మండల కేంద్రంలో గురువారం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజవర్గ క్యాలెండర్‌ను బీఆర్‌ఎస్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లాం పీఏసీఎస్ వైస్ చైర్మన్ విజయ్‌భాస్కర్, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు దుంబాల భాస్కర్‌రెడ్డి, నాయకులు మార్పు శ్రీనివాసురెడ్డి, ఏదునూరి వీరయ్య, గొరిగె మదార్, బండ చంద్రమౌళి, శేఖర్, వేముల కృష్ణారెడ్డి, తుంగ నాగరాజు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్పెషల్ విజార్డ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



జనగామ రూరల్/జఫర్‌గఢ్: హైదరాబాద్‌లో ఈనెల 13న జరిగే స్పెషల్ విజార్డ్ రాష్ట్ర స్థాయి పోటీలకు జనగామ పట్టణంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థి ఎండీ.యాసిన్, జఫర్‌గఢ్ ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థినులు రాపాక శ్రీనిత, దేశిని షణ్ముఖప్రియ ఎంపికైనట్లు ఆయా స్కూళ్ల బాధ్యులు అముతుల్ ఆలియా, గైడ్ హిమబిందు, దేవ్సళ్లపల్లి శ్రీకాంత్ తెలిపారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి ఇంగ్లిష్ భాషా నైపుణ్య పోటీల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రయాణం ప్రాణసంకటం

- గుంతలమయంగా నిడిగొండ-ఇబ్రహీంపూర్ రోడ్డు
- మరమ్మతులు చేయాలంటున్న వాహనదారులు



కంకర తేలిన రోడ్డు



అధ్వానంగా ఉన్న నిడిగొండ-ఇబ్రహీంపూర్ రోడ్డు

రఘునాథపల్లి: మండలంలోని నిడిగొండ–ఇబ్రహీంపూర్ బీటీ రోడ్డు కంకర తేలి గుంతలమయంగా మారింది. అధ్వానంగా ఉన్న ఈ రోడ్డుపై ద్విచక్రవాహనాలు, ఆటోలు ఇతర వాహనాలు సరిగా వెళ్లలేని స్థితికి చేరుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇబ్రహీంపూర్, ఫతేషాపూర్, లక్ష్మీతండా, మాధారం గ్రామాల ప్రజలు నిత్యం ఈ రోడ్డుపై రఘునాథపల్లి, జనగామకు రాకపోకలు సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. గుంతల కారణంగా వాహనాలు దెబ్బతింటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కల్వర్ట్‌పై ప్రమాదకరంగా గుంతలు ఏర్పడినా పట్టించుకునే నాథుడే లేడని వాపోతున్నారు. కనీసం మరమ్మతులైనా చేయించాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఉన్నతాధికారులు స్పందించి ధ్వంసమైన బీటీ రోడ్డు స్థానంలో నూతన బీటీ రోడ్డు వేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

పదోన్నతి కల్పించాలి



జఫర్‌గఢ్: తిమ్మంపేటలో తరగతులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న టీచర్లు

పాలకుర్తి టౌన్: భాషా పడింతులు, వ్యాయమ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలని రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విద్యాశాఖ నోడల్ అధికారితో పాటు పలు పాఠశాలలో హెచ్‌ఎంలకు వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయులు కొప్పుల తులసి, అబ్దుల్ మజిద్, మాధవి, ఆంజనేయులు, నవేద, నజియా, వకుళ, సంజీవ్ పాల్గొన్నారు.

తరగతుల బహిష్కరణ

జఫర్‌గఢ్: పండిట్ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు జనగామ జేఏసీ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా పాఠశాలలో తెలుగు, హిందీ, ఉర్దూ, వ్యాయామ ఉపాధ్యాయులు 9, 10 తరగతులను బహిష్కరించి గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు ములుకనూరి శంకర్ మాట్లాడుతూ తెలుగు మహాసభల సందర్భంగా సీఎం కేసీఆర్ భాషా పండితులు, వ్యాయమ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయకపోడం దారుణమన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి పని చేస్తున్న పండిత ఉపాధ్యాయులు ఇప్పటి వరకు పదోన్నతులకు నోచుకోవడం లేదన్నారు. కాగా, ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు ముందుగా నల్లబ్యాడ్జీలు ధరించడంతో పాటు తరగతులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలు, రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రబడ్జెట్ దోహదం



బి. బీరప్ప

జనగామ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023–24 బడ్జెట్ పేద కుటుంబాలతో పాటు రాష్ట్రాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని చార్టెడ్ అకౌంటెంట్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి, మహిళలు, రైతులు, యువత, పెద్దలు, గిరిజనుల సంక్షేమం, అన్ని వర్గాల ఆకాంక్షలను బడ్జెట్ ప్రతిబింభించిందన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, తయారీ రంగాలకు ప్రోత్సాహం, ఉద్యోగాల కల్పన, సులభతర వాణిజ్యం చేసుకునే విధంగా వృద్ధి ఆధారిత బడ్జెట్ అని కొనియాడారు. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించటంతో పాటు దేశీయంగా వినియోగాన్ని పెంచే విధంగా ఉందన్నారు. రాబోయే అమృత కాలానికి ఆదర్శనీయమైన, ఆచరణాత్మకమైన బడ్జెట్ నవ భారత నిర్మాణంలో సమ్మిళిత సుస్థిర అభివృద్ధికి పెద్దపీట వేయడం ఖాయమన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఒక సంవత్సర కాలనికి రూ.45 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడం దేశ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తోందన్నారు. ఇందులో 33 శాతం ఉద్యోగాల కల్పన, పరిశ్రమలకు ఊతం ఇచ్చే విధంగా ఉందన్నారు.

బడ్జెట్‌లో పేదలకు ఊరట

బచ్చన్నపేట: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేద ప్రజలకు ఊరట లభించినదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను రూపొందించిందన్నారు.

ఇప్పగూడెం లైబ్రరీకి పోటీపరీక్షల పుస్తకాలు



పోటీపరీక్షల పుస్తకాలతో యువకులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెంలోని మంతెన నారాయణరెడ్డి స్మారక గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలను గురువారం పంపించారు. ఈ సందర్భంగా యువకులు మంద మహేందర్, గొడిశాల అశోక్, బొంకూరి సురేష్ మాట్లాడుతూ ఇప్పగూడెం గ్రంథాలయాన్ని స్టడీ సెంటర్‌గా ఎంపిక చేసి నిరుద్యోగ యువత పోటీపరీక్షలకు సిద్ధ అయ్యేలా స్టడీమెటీరియల్ అందించడం సంతోషకరమన్నారు. ఈమేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జీఎంపీఎస్ మండల కార్యవర్గం



నర్సయ్య



భిక్షపతి

కొడకండ్ల: జీఎంపీఎస్ మండల నూతన కమిటీని మేకల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవేందర్, రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల జీఎంపీఎస్ అధ్యక్షుడిగా మద్దెబోయిన నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా బొమ్మరబోయిన భిక్షపతి, ఉపాధ్యక్షులుగా నక్క అశోక్, నరేష్‌లు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో మహేందర్, శ్రీను, లింగయ్య, వెంకటరత్నం, అంజయ్య పాల్గొన్నారు.

అంధత్వ నివారణే లక్ష్యం



చిల్పూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య



జనగామ: కౌన్సిలర్‌కు కంటి పరీక్ష చేస్తున్న వైద్యులు

చిల్పూర్: తెలంగాణలో అంధత్వ నివారణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని వంగాలపల్లిలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరూరి ప్రణితప్రదీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న వారికి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిత, స్టేషన్‌ఘన్‌పూర్ జెడ్పీటీసీ మారపాక రవి, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడి ఎంపీఓ మధుసూదన్, ఆర్ఐ శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం ఈద రమేష్ కుమార్, ఎంపీటీసీ పాశం శిరీష, పంచాయతీ కార్యదర్శి తిరుమల రెడ్డి, డాక్టర్లు మౌనిక, రాజమౌళి, హెచ్ఈఓ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలి

జనగామ: ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచితంగా నిర్వహిస్తున్న కంటి వెలుగుల కార్యక్రమాన్ని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని 3వ వార్డు కౌన్సిలర్ పగిడిపాటి సుధాసుగుణాకర్‌రాజు అన్నారు. అనంతరం కౌన్సిలర్‌కు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. కాగా, జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు వైద్య పరీక్షలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు అంబటి రాజయ్య, ఏదునూరి బుచ్చయ్య, ఆంజనేయులుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరించాలి



మాట్లాడుతున్న రాంమోహన్‌రెడ్డి

దేవరుప్పుల: మోదీ సర్కార్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని నీర్మాలలో బీజేపీ మండల శక్తి కేంద్ర ఇన్‌చార్జీల సమావేశానికి మండల ఉపాధ్యక్షుడు కారుపోతుల అశోక్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల పురోగతి కోసం కేంద్రం నిధులు ఇస్తే తమవిగా కేసీఆర్ సర్కార్ చెప్పి ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ రాజశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, సీనియర్ నాయకులు ఉప్పల్ రెడ్డి, సత్తి రెడ్డి, మహేష్ , కరుణాకర్, సాయి తేజ, ప్రవీణ్, ఉదయ్, భాస్కర్ పాల్గొన్నారు.

కుంగ్‌ఫూలో విద్యార్థుల ప్రతిభ



మెడల్స్ సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, కరాటే మాస్టర్

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు టి.అర్చన, టి.అమిత, ఏషియాపాల్, సాత్విక్, అరవింద్ జనవరి 29న జీడిమెట్లలోని షాపూర్‌లో జరిగిన రెడ్‌స్టార్ కుంగ్‌ఫూ పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపాల్ గట్టు స్వప్న, కరాటే మాస్టర్ రమేష్ తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో వారు విద్యార్థులను గురువారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, మార్షల్ ఆర్ట్స్‌లో రాణించడంపై హర్షం వ్యక్తం చేశారు.

అంకితభావంతో పనిచేయాలి



పౌష్టికాహారంతో జార్జిరెడ్డి తదితరులు

తరిగొప్పుల: అంగన్‌వాడీ టీచర్లు విధులపట్ల అంకితభావంతో పనిచేయాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బీరెడ్డి జార్జిరెడ్డి అన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంత అధ్యక్షతన గురువారం మండలంలోని మరియపురం గ్రామంలో సర్కిల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ రమాదేవి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సూచించారు. ఏసీడీపీఓ విక్టోరియా రాణి, పంచాయతీ కార్యదర్శి అమనగంటి మహేందర్ పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతుల దహనం



జనగామ రూరల్: బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

జనగామ రూరల్: ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపుల్లో భారీగా కోత విధించడం దారుణమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సింగారపు రమేష్ ఎదునూరి వెంకట్రాజం అన్నారు. గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కువ మంది ఆధారపడి జీవిస్తున్న చట్టానికి నిధుల కేటాయింపు అంతంత మాత్రమే ఉందన్నారు. ప్రజలు అభివృద్ధి చెందాలంటే ఉపాధికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బి.శేఖర్ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టింది తిరోగమన బడ్జెట్ అని అన్నారు. నాయకులు సోమసత్యం, మహేందర్, దుర్గాప్రసాద్, రాజేశ్వరీ, సుధాకర్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు మొండి చేయి

పాలకుర్తి: దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపించిందని దయన్న నియోజకవర్గ నాయకులు రావుల సత్యనారాయణ, మంద ఎల్లయ్య విమర్శించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో ప్రభుత్వం దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం నిధులు కేటాయింపు జరుపాలని వారు అన్నారు. ఈ సమావేశంలో స్వామి, వెంకన్న, నర్సయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: వీఆర్‌ఏల సమస్యల్ని పరిష్కరించాలని జేఏసీ జిల్లా చైర్మన్ తాళ్లపెల్లి జయరాజ్ అన్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు వీఆర్‌ఏలతో కలిసి ఆయన గురువారం డివిజన్ కేంద్రంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ వీఆర్‌ఏల సమస్యలపై ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేస్కేల్ విషయంలో గత మూడుసార్లు అసెంబ్లీలో, ప్రగతిభవన్‌లో వీఆర్‌ఏలందరికీ పేస్కేల్ అందిస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించి ఇంతవరకూ అందించకపోవడంపై వీఆర్‌ఏలు ఆవేదన చెందుతున్నారన్నారు. వీఆర్‌ఏలకు పేస్కేల్, అర్హులైన వీఆర్‌ఏలకు పదోన్నతులు, 55 సంవత్సరాల వయస్సు నిండిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు తదితర తమ న్యాయమైన డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఏల జేఏసీ నాయకులు పాలెపు శ్రీనివాస్, ఎలిశాల రాము, యాదేష్, గుర్రం రమ్యజ్యోతి, రాజు, అభి తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

లింగాలఘణపురం: మండల కేంద్రానికి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కాలేజీని మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని ప్రజలు రాజకీయాకతీతంగా ఎమ్మెల్యే రాజయ్యకు వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ విజయ్‌మనోహర్, ఎంపీటీసీ భిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాసు, వీడీసీ నాయకులు ఉపేందర్, మల్లేశం, నాయకులు మోహన్, భాగ్యలక్ష్మి, యాదగిరి, వెంకటేష్, శ్రీహరి, శ్రీనివాసుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ నర్సయ్యకు సేవారత్న



లింగాలఘణపురం: జనగామకు చెందిన సోషల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక సేవ చేస్తున్న మండలంలోని నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్యకు గురువారం జనగామలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సేవారత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా నర్సయ్యకు మెమెంటో, శాలువాతో సన్మానించారు. డాక్టర్ రాజమౌళి, డాక్టర్ కల్నన్ భిక్షపతి, డాక్టర్ రుద్రోజు శిరీష, సోమనర్సింహాచారి, జీవై కృష్ణ, ప్రభాకర్, సోమేశ్వరాచారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరించాలి



ఆలయంలో పనులను పరిశీలిస్తున్న ఈఓ

బచ్చన్నపేట: ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన మండలంలోని కొడవటూర్ స్వయంభూ శ్రీ సిద్దేశ్వర దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి కోరారు. గురువారం గ్రామంలోని సిద్దేశ్వరాలయ ఆవరణలో సొంత ఖర్చులతో తూర్పు ద్వార నిర్మాణ పనులను చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దేశ్వరాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈఓ చిందం వంశీ, సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

పేదలకు దుప్పట్ల పంపిణీ

లింగాలఘణపురం: మండలంలోని నేలపోగులలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో పేదలు, వృద్ధులు, పత్తి మిల్లులో పని చేసే ఛత్తీస్‌గఢ్ కూలీలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జీఎంటీ జిల్లా కోఆర్డినేటర్ లయన్ పుట్ట హరికిషన్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు గందె వేణు, కార్యదర్శి బిజ్జాల నవీన్, కోశాధికారి సాంబశివరావు, పూర్వ అధ్యక్షుడు గట్టు శ్రీనివాసు, స్టేషన్‌ఘన్‌పూర్ కార్యదర్శి మధుసూదన్ పాల్గొన్నారు.

ఎన్నిక

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డలోని అమ్మ మహిళా మండలి సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా మందాడి ఆశ, ఉపాధ్యాక్షులుగా గుండె అనసూయ, సభ్యులుగా తిరునూరి రమ, వాతాల సోమలక్ష్మి, భువనగిరి లక్ష్మి తదితరులు ఎన్నికయ్యారు.

నియామకం

జనగామ రూరల్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ అధ్యక్షుడు నూతి శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా ఓబీసీ అధ్యక్షుడు లోకుట్ల ప్రవీణ్ జనగామ మండల ఓబీసీ అధ్యక్షుడుగా కురాకుల నాగరాజును నియమించారు. ఈ మేరకు ఆయనకు గురువారం నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపారు.

సంతాపం

దేవరుప్పుల: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు జోగు సోమనర్సయ్య సోదరుడు రిటైర్డ్ ఉద్యోగి కొమురయ్య గురువారం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయన మృతి పట్ల ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేష్, జెడ్పీటీసీ పల్ల భార్గవిసుందర్‌రామిరెడ్డి, సర్పంచ్ రమాదేవి నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ దశరథ, ఎంపీటీసీ రేణుక కిష్టయ్య, వెంకటేశ్వర్లు సంతాపం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మండలంలోని కడవెండిలో మృతి చెందిన భాషిపాక అబ్బయ్య కుటుంబాన్ని సర్పంచ్ పోతిరెడ్డి బెల్లినాలీనారెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

నివాళి

రఘునాథపల్లి: మండలంలోని యాపలగడ్డతండాకు చెందిన వాంకుడోత్ శ్రీనివాస్(37) బుధవారం రఘునాథపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య గురువారం సంఘం నాయకులతో కలిసి యాపలగడ్డ తండాకు చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఐలేష్, శ్రీనివాస్, రవి, లాలు, సాయిరాం, అమ్ము, సురేష్ ఉన్నారు.

విద్యుత్ కోతలు నివారించాలి

పాలకుర్తి టౌన్: సమయపాలన లేకుండా విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందుకుల పడుతున్నారని, కరెంట్ కోతలను నివారించేందుకు ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పలు సమస్యలను లేవనెత్తారు. కరెంటు కోతలకు సమయ పాలన లేదని,ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ వి.అశోక్‌కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యు ఎండీ మదార్, మండల కోఆప్షన్ సర్వర్‌ఖాన్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

దేవరుప్పుల: మండలంలోని కోలుకొండలో ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్రగాయలయ్యాయి. గురువారం ఆ గ్రామ శివారులోని దాబాలో పనిచేస్తున్న ఒడిసాకు చెందిన అలోక్ బైక్‌పై విధులకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో అలోక్‌కు తీవ్రగాయాలకావడంతో అంబులెన్స్‌లో జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పోలీసులు ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

పశువుల రక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలి



మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి

రఘునాథపల్లి: పశువుల సంరక్షణలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పశువైద్యాధికారి అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని బాంజీపేటలో గురువారం జనగామ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని సర్పంచ్ గొరిగె భాగ్య, ఎంపీటీసీ రచ్చ సోమనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ శిబిరంలో గ్రామంలోని 108 పశువులకు చికిత్స చేశామన్నారు. 4 నెలల నుంచి 8 నెలల వయస్సు గల దూడలకు ఆవు బ్రూసెల్లోసిస్ టీకాలు వేశామని తెలిపారు. ఈ టీకాల ద్వారా రోగాల నుంచి దూడలను సంరక్షించుకోవచ్చన్నారు. డాక్టర్ శ్రీనాథ్, మండల రైతు బంధు కోఆర్డినేటర్ గొరిగె రవి, విజయ డైరి అధ్యక్షుడు చాట్ల శ్రీనివాస్, పశు మిత్రలు, రైతులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జనగామ : 9951602871
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి.సత్యం (S.R) : 8008671692 (పాలకుర్తి)
యం.డి. ఖలీల్ (S.R): 8179719313 (జనగామ)
జి. రవియాదవ్ (A.C.O): 9032782191